ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్.(2010) – వైద్య కారణాల పై మంజురైన అర్ధ వేతన సెలవును (45) రోజులకు కుదిస్తూ మరియు వినియోగించని సెలవు కాలమును రద్దు చేయుట - ఉత్తర్వులు – జారీ.

సాదారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:448 తేది:28-02-2019

క్రింది వాటిని పరిశీలించండి:

1. జి.ఓ.ఆర్.టి సంఖ్య. 248, సాధరణ పరిపాలన (అతి గోపనియం .ఏ) శాఖ, తేది 05.02.2019.
2. శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్.(2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వారి లేఖ తేది 20.02.2019.

***

ఉత్తర్వు:-

పై సూచిక 2 నందు నివేదించిన పరిస్థితులను దృష్టిలోఉంచుకొని , శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్. (2010) తేది: 15.02.2019 నాడు సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ పదవీ నందు రిపోర్ట్ చేసినందున, సూచిక 1 లో ఇచ్చిన ఉత్తర్వులను పాక్షికంగా సవరించుచు, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారం , శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్.(2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వారికి వైద్య కారణాల పై మంజురు చేసిన 74 రోజుల అర్ధ వేతన సెలవు నందు, తేది 01.01.2019 నుండి 14.02.2019 వరకు గల (45) రోజులు అర్ధ వేతన సెలవును మంజూరు చేయడమైనది. మరియు తేది:15.02.2019 నుండి తేది:15.03.2019 వరకు గల అర్ధ వేతన సెలవును రద్దు చేయడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్.(2010), ను ప్రస్తుత పే నందు కొనసాగిస్తూ ఆమె సెలవులో వెళుతున్నదని ధృవీకరించబడినది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్.(2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వారికి.

శ్రీ ఐ. శ్రీనివాస శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్ (1995), ప్రభుత్వ కార్యదర్శి, (చేనేత మరియు జౌళి శాఖా) పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖా.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

నకలు ప్రతి:

పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ.

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు

విడి ప్రతి / స్టాక్ ఫైల్.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయం)